ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట రోడ్డు డివైడర్ తొలగింపు

రద్దీ సమయంలో ఒకే మార్గంలో రెండు వైపులా రాకపోకలకు అవకాశం

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లో పెరిగిన ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం క్షేత్రస్థాయిలో పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. మాదాపూర్, రాయదుర్గం వైపు నుంచి గచ్చిబౌలి మీదుగా శేరిలింగంపల్లి, ఔటర్ రింగు రోడ్డు వైపు వెళ్లే వాహనాలతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట నిత్యం విపరీతమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. రద్దీ సమయాల్లో బయోడైవర్సిటీ జంక్షన్ నుంచి గచ్చిబౌలి ఓఆర్ఆర్ జంక్షన్ వరకు సుమారు 2 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జి.హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ కొంతం చంద్రశేఖర్ రెడ్డి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ మార్గంలో ఉన్న రోడ్డు డివైడర్‌ను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం సమీపంలో తొలగించి ట్రాఫిక్ తక్కువగా ఉన్న మార్గంలో వాహనాలను మళ్లిస్తున్నారు.



రోడ్డు డివైడర్‌ను తొలగించడంతో ఒకే మార్గంలో ఎదురెదురుగా వెళ్తున్న వాహనాలు.. పరిశీలిస్తున్న ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జి.హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి

ప్రతిరోజూ 3 గంటల పాటు మళ్లింపు..

రాయదుర్గం బయోడైవర్సిటీ చౌరస్తా నుంచి గచ్చిబౌలి ఓఆర్ఆర్ జంక్షన్ వెళ్లే మార్గంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వాహనాలను మళ్లిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జి.హనుమంతరావు తెలిపారు. ఎటువైపు ట్రాఫిక్ రద్దీ తక్కువగా ఉంటే ఆ మార్గంలో బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను మళ్లిస్తున్నామని, ఈ ప్రక్రియను ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సాయంత్రం రద్దీ సమయంలో 3 గంటల పాటు మళ్లింపు చేపట్టడం వల్ల ఇళ్లకు వెళ్లే ఐటీ ఉద్యోగులకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. సుమారు రెండు కిలోమీటర్లకు పైగా వాహనాలు ఎదురెదుగా వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ కోన్స్ ఏర్పాటు చేసి తమ సిబ్బంది ట్రాఫిక్ రద్దీని నియంత్రిస్తుంటారని ఆయన పేర్కొన్నారు.



ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న జేఎన్‌టీయూ విద్యార్థులు, ఆచార్యులు

జేఎన్‌టీయూలో 'యాంటీ ర్యాగింగ్' ర్యాలీ

ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉంచాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ పిలుపు

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సహ ఆచార్యులు, సీనియర్ విద్యార్థులు యాంటీ ర్యాగింగ్ ర్యాలీ నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వివిధ విభాగాల మీదుగా యూనివర్సిటీ ప్రధాన గేటు వద్దకు చేరింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలను విద్యార్థులకు వివరించారు. జేఎన్‌టీయూ కళాశాలను 'ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉంచాలని విద్యార్థులకు, ఆచార్యులకు పిలుపునిచ్చారు. ర్యాలీలో వైస్ ప్రిన్సిపాల్ రఘురామ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుప్రీతి, క్లాసరూం కాంప్లెక్స్ చైర్మన్ పార్వతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్త సైదానాయక్, వివిధ విభాగాల ఆచార్యులు హేమలత, లక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 20న నెక్లెస్ రోడ్డులో 5కే రన్

- 'డ్రగ్స్ రహిత తెలంగాణ' పోస్టర్ ఆవిష్కరణ



'డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నరేందర్‌రెడ్డి, తెలంగాణ విద్యా సమితి ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబరు 20న 'డ్రగ్స్ రహిత తెలంగాణపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యా సమితి అధ్యక్షుడు పెండెం తారక్‌రామ్ వెల్లడించారు. కార్యక్రమం లో భాగంగా నెక్లెస్ రోడ్డులో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ-5కే రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంగళవారం గచ్చిబౌలిలో ఆవిష్కరించినట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి ప్రతినిధులు కైలాష్ నేత, గణేష్ నాయక్, శ్యామ్ రెడ్డి, పలువురు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల 'బస్తీ బాట'

అల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్ కాలనీలో మంగళవారం విద్యుత్ అధికారులు 'బస్తీ బాట' నిర్వహించారు. ఎస్‌పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ పాండ్యానాయక్, ఎస్ఈ చంద్రశేఖర్, డీఈ శ్యామ్‌కుమార్, ఏఈ రాకేష్‌గౌడ్‌తో పాటు సిబ్బంది కాలనీలో తిరుగుతూ స్థానికులను అడిగి విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస్‌రావు పలు సమస్యలను వివరించారు. స్పందించిన అధికారులు అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లను అప్‌గ్రేడ్ చేస్తామని, పాత కేబుల్స్ మార్పు, కొత్త లైన్ల ఏర్పాటు వంటి పనులను దశలవారీగా చేస్తామన్నారు.

కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ హెచ్ఎంటీ శాతవాహన కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాన్ఫరెన్స్ హాల్‌ను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ప్రస్తుతం ఉన్న తాత్కాలిక కమ్యూనిటీ హాల్ స్థానంలో శాశ్వత భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.



కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

ఎమ్మెల్యేను కలిసిన ఎక్సైజ్ అధికారులు

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్‌లో ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ మంజూరైన సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలను కట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.

'రాష్ట్రంలో 4 లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు'

బర్కత్‌పుర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయొద్దని టీయూడబ్ల్యూజే రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విరాహత్ అలీ, రాంనారాయణ వెల్లడించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక వర్గం-4 లేబర్ కోడ్‌లు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల ప్రభావం మీడియాపై బలంగా ఉందని, లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులతో పాటు ఉద్యోగులు తమ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌ల వల్ల కొత్త ప్రమాదం వచ్చే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.వి.కృష్ణారావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట రోడ్డు డివైడర్ తొలగింపు

రద్దీ సమయంలో ఒకే మార్గంలో రెండు వైపులా రాకపోకలకు అవకాశం

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లో పెరిగిన ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం క్షేత్రస్థాయిలో పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. మాదాపూర్, రాయదుర్గం వైపు నుంచి గచ్చిబౌలి మీదుగా శేరిలింగంపల్లి, ఔటర్ రింగు రోడ్డు వైపు వెళ్లే వాహనాలతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట నిత్యం విపరీతమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. రద్దీ సమయాల్లో బయోడైవర్సిటీ జంక్షన్ నుంచి గచ్చిబౌలి ఓఆర్ఆర్ జంక్షన్ వరకు సుమారు 2 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జి.హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ కొంతం చంద్రశేఖర్ రెడ్డి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ మార్గంలో ఉన్న రోడ్డు డివైడర్‌ను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం సమీపంలో తొలగించి ట్రాఫిక్ తక్కువగా ఉన్న మార్గంలో వాహనాలను మళ్లిస్తున్నారు.

రోజూ 3 గంటల పాటు మళ్లింపు..

రాయదుర్గం బయోడైవర్సిటీ చౌరస్తా నుంచి గచ్చిబౌలి ఓఆర్ఆర్ జంక్షన్ వెళ్లే మార్గంలో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వాహనాలను మళ్లిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జి.హనుమంతరావు తెలిపారు. ఎటువైపు ట్రాఫిక్ రద్దీ తక్కువగా ఉంటే ఆ మార్గంలో బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను మళ్లిస్తున్నామని, ఈ ప్రక్రియను ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సాయంత్రం రద్దీ సమయంలో 3 గంటల పాటు మళ్లింపు చేపట్టడం వల్ల ఇళ్లకు వెళ్లే ఐటీ ఉద్యోగులకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. సుమారు రెండు కిలోమీటర్లకు పైగా వాహనాలు ఎదురెదుగా వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ కోన్స్ ఏర్పాటు చేసి తమ సిబ్బంది ట్రాఫిక్ రద్దీని నియంత్రిస్తుంటారని ఆయన పేర్కొన్నారు.



రోడ్డు డివైడర్‌ను తొలగించడంతో ఒకే మార్గంలో ఎదురెదురుగా వెళ్తున్న వాహనాలు.. పరిశీలిస్తున్న ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ జి.హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి

జేఎన్‌టీయూలో 'యాంటీ ర్యాగింగ్' ర్యాలీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సహ ఆచార్యులు, సీనియర్ విద్యార్థులు యాంటీ ర్యాగింగ్ ర్యాలీ నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వివిధ విభాగాల మీదుగా యూనివర్సిటీ ప్రధాన గేటు వద్దకు చేరింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలను విద్యార్థులకు వివరించారు. జేఎన్‌టీయూ కళాశాలను 'ర్యాగింగ్ రహిత క్యాంపస్'గా ఉంచాలని విద్యార్థులకు, ఆచార్యులకు పిలుపునిచ్చారు. ర్యాలీలో వైస్ ప్రిన్సిపాల్ రఘురామ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుప్రీతి, క్లాస్‌రూం కాంప్లెక్స్ చైర్మన్ పార్వతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్త సైదానాయక్, వివిధ విభాగాల ఆచార్యులు హేమలత, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న జేఎన్‌టీయూ విద్యార్థులు, ఆచార్యులు

నిరక్షరాస్యత నిర్మూలనకు విద్యావంతులు కృషి చేయాలి

ఖేల్‌కాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతీ విద్యావంతుడు కృషి చేయాలని ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రమణ్యం పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో శ్రీక్ ప్లానెట్ నెక్ష్యుస్ క్యాంపస్ వార్షికోత్సవం సంగం-2025 క్రీడోత్సవాలు సోమవారం ఉత్సాహంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎల్‌వీ సుబ్రమణ్యం పలువురు ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. విద్యతో పాటు సమాజ సేవ పైనా అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థల చైర్మన్ బొల్లినేని శీనయ్య, వైస్ చైర్మన్ పాండురంగాచారి, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేడుకలను ప్రారంభిస్తున్న సుబ్రమణ్యం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నరేందర్‌రెడ్డి, తెలంగాణ విద్యా సమితి ప్రతినిధులు

డిసెంబరు 20న నెక్లెస్ రోడ్డులో 5కే రన్

● 'డ్రగ్స్ రహిత తెలంగాణ' పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబరు 20న 'డ్రగ్స్ రహిత తెలంగాణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యా సమితి అధ్యక్షుడు పెండెం తారక్‌రామ్ వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా నెక్లెస్ రోడ్డులో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ-5కే రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంగళవారం గచ్చిబౌలిలో ఆవిష్కరించినట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి ప్రతినిధులు కైలాష్ నేత, గణేష్ నాయక్, శ్యామ్‌రెడ్డి, పలువురు విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీబాగ్‌కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీబాగ్‌కాలనీలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, ఔట్‌లెట్ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. అవసరమైన చోట మ్యాన్‌హోల్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం శరత్‌రెడ్డి, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, మోహన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం..

హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ హెచ్ఎంటీ శాతవాహన కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాన్ఫరెన్స్ హాల్‌ను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ప్రస్తుతం ఉన్న తాత్కాలిక కమ్యూనిటీ హాల్ స్థానంలో శాశ్వత భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.

సీఎంఆర్ఎఫ్ అందజేత..

హఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీకి చెందిన సంపత్‌కుమార్‌కు మంజూరైన రూ.2.50లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే గాంధీ అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

లేగల స్పోర్ట్స్ అకాడమీని సందర్శించిన తిలక్ వర్మ



క్రికెటర్ తిలక్ వర్మతో స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు ప్రవీణ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి

గచ్చిబౌలి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ క్రికెటర్ తిలక్‌వర్మ మంగళవారం లింగంపల్లిలోని లేగల క్రికెట్ స్టేడియాన్ని సందర్శించారు. త్వరలో సౌతాఫ్రికా టూర్‌లో భాగంగా జరుగుతున్న మూడు మ్యాచ్‌లకు తిలక్ వర్మ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయన మంగళవారం అకాడమీని సందర్శించారు. నిర్వాహకులు లేగల ప్రవీణ్‌రెడ్డి, లేగల నవీన్‌రెడ్డి తిలక్‌వర్మను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. తిలక్‌వర్మ 16 ఏళ్లుగా ఇక్కడే శిక్షణ పొందారని, కోచ్ సలాం ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుని భారత క్రికెట్‌లో స్థానం పొందడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ సలాం, మెంటర్ పృథ్వీరెడ్డి పాల్గొన్నారు.


నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

ఓజీ కుష్ పట్టివేత.. ఒకరి అరెస్టు

పేట్‌బషీరాబాద్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓజీ కుష్ (హైబ్రీడ్ గంజాయి)ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ టాస్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బాచు పల్లి ప్రాంతానికి చెందిన సుజిత్‌రావు, నవ్య అనేవారు హిమాచల్ ప్రదేశ్‌లోని కసోరి ప్రాంతంలో ఉంటూ కుముద్ శ్రీవాస్తవ్(25) అనే యువకుడికి కొరియర్ ద్వారా ఓజీ కుష్‌ను పంపిస్తున్నారు. ఇతను వాట్సాప్ ద్వారా ఆర్డర్లు తీసుకొని కస్టమర్లకు సరఫరా చేస్తున్నాడు. ఈ వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అం దు కున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు లయోలా కళాశాల వద్ద కాపుకాసి కుముద్ శ్రీవాస్తవ్‌ను అదుపులోకి తీసుకున్నాడు. అతడి వద్ద నుంచి రూ.3 లక్షలు విలువ చేసే 260 గ్రాముల హైబ్రీడ్ గంజాయి (ఓజీ కుష్)ను, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న సుజిత్‌రావు, నవ్యల కోసం గాలిస్తున్నారు.


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

జీడిమెట్ల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇన్‌సర్వీసు టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ కుత్బుల్లాపూర్ మండల ప్రధాన పురుషోత్తం డిమాండ్ చేశారు. యూటీఎఫ్ పిలుపు మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ సంఘం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రికి వినతి పత్రాలు ఈమెయిల్ ద్వారా పంపించి, నిరసన వ్యక్తంచేశారు. సుప్రీం కోర్టు తీర్పుపై సమీక్షించి రక్షణ కల్పిస్తామని భరోసా ఇవ్వాలని కోరారు. 2010 ఆగస్టు 23కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదన్నారు. డీఎస్సీ పరీక్ష రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష రాయమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

అష్టలక్ష్మి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత


ధనరాజ్ యాదవ్‌తో దాతలు, ఆలయ కమిటీ సభ్యులు

నిజాంపేట,నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో నిర్మిస్తున్న అష్టలక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేటకు చెందిన ప్రణవి ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు చెందిన నాగమురళీకృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, ఆలయ శిఖర నిర్మాణం కోసం రూ.3 లక్షలను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ, మధురానగర్ కాలనీలో ఈ ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఆలయ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, మరింత మంది దాతలు ముందుకొచ్చి వస్తు, ధనరూపేనా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్‌రావు,రాంబాబు, లింగయ్య, హేమంత్, మద్ది య్యహన్మంతరావు, రామలక్ష్మారెడ్డి, ఆలయ అర్చకులు మారుతిస్వామి ఉన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

- ప్రొక్లెయినర్ ముందు నిల్చొని అడ్డుకున్న మహిళలు
- తాము వేసుకున్న రోడ్డును ఎలా తొలగిస్తారని నిలదీత
- ముందుగా బాలాజీ కాలనీలోని ఆక్రమణలు తొలగించాలని పట్టు
- పోలీసుల జోక్యంతో తొలగిన ఉద్రిక్తత


తమ ఇళ్ల ముందు రోడ్డును తొలగించొద్దని కాంట్రాక్టర్‌ను హెచ్చరిస్తున్న మహిళలు


ప్రొక్లెయినర్‌కు అడ్డుపడుతున్న మహిళను పక్కకు తీసుకెళ్తున్న మహిళా కానిస్టేబుళ్లు

నిజాంపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో రోడ్డు ఆక్రమణల తొలగింపు సందర్భంగా కొద్దిపాటి ఉద్రిక్తత నెలకొంది. రోడ్డు తమ సొంత నిధులతో వేసుకున్నామని, తమ ఇళ్ల ముందు రోడ్డును ఎలా తవ్వేస్తారని అధికారులపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా జేసీబీకి అడ్డంగా నిల్చున్నారు. పోలీసులు వారికి సర్ది చెప్పి పక్కకు పంపివేయగా, అధికారులు రోడ్డుపై ఆక్రమణలను కొంతమేర తొలగించారు.

6 నెలల క్రితమూ తొలగింపు:

గత 6 నెలల క్రితం హైడ్రా అధికారులతో వచ్చిన మున్సిపల్ అధికారులు ఇదే విధంగా రోడ్డు ఆక్రమణల పేరుతో కొంతమేరకు తొలగించారు. మళ్లీ ఇప్పుడు ఈ విధంగా మమ్మలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కాలనీలో రోడ్డు ఆక్రమణల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్ల ముందు ఆక్రమణలను తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించాలంటూ పక్కనే ఉన్న బాలాజీ కాలనీవాసులు కోర్టును ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆరు నెలల క్రితమే మున్సిపల్ అధికారులు హైడ్రా అధికారులతో కలిసి వచ్చి ఆక్రమణలను కొంత మేర తొలగించి వెళ్లారు.

- మున్సిపల్ అధికారులు మళ్లీ మంగళవారం ఉదయం 10 గంటలకు వచ్చి ఇళ్ల ముందు ఉన్న ఆక్రమణలను ప్రొక్లెయినర్ సహాయంతో తొ లగించేందుకు రాగా కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అడ్డుకున్నారు. మా సొంత డబ్బులతో రోడ్డు వేసుకుంటే ఆక్రమణలు అంటూ ఎలా తొలగిస్తారని అధికారులపై మండిపడ్డారు.

ముందు అక్కడ తొలగించి రండి:

"మాపై ఫిర్యాదు చేసిన బాలాజీ కాలనీలోనే రోడ్డు ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి. మున్సిపల్ అధికారులు ముందు అక్కడ తొలగించి ఆ తర్వాత మా కాలనీకి రావాల్సిందే. పోలీసులు, ప్రొక్లెయినర్లు, కాంట్రాక్టర్‌ను వెంటపెట్టుకుని వచ్చి ఆక్రమణల పేరుతో మేము వేసుకున్న వాటర్ డ్రమ్ములు, సిమెంట్ రోడ్డును తవ్వి అరాచకం సృష్టించడం ఏమిటి" అని మహిళలు ప్రశ్నించారు. ఓ మహిళ ప్రొక్లెయినర్‌కు అడ్డంగా నిల్చున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

- అక్కడే ఉన్న బాచుపల్లి ఎస్సైలు రాజశేఖర్‌రెడ్డి, సంధ్యారెడ్డి మహిళకు సర్ధి చెప్పి పక్కకు పంపించి ఆక్రమణల తొలగింపు సాఫీగా జరిగేందుకు ప్రయత్నించారు. స్థానికుల ఆందోళన నేపథ్యంలో అధికారులు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒక వీధిలో 10 మీటర్లు, మరో వీధిలో 10 మీటర్ల మేర మాత్రమే ఆక్రమణలను తొలగించగలిగారు. తొలగించగా వచ్చిన మట్టిని, నిర్మాణ వ్యర్థాలను డీసీఎంలు, ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించారు.

దోమల వ్యాప్తితో కునుకు కరువు


ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి): దోమలు దండయాత్రతో కంటిపై కునుకు కరువయ్యిందని జనం గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరా రం, గాజులరామారం డివిజన్ల లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయని అల్లాడుతున్నారు. పరిసరాల్లో పెరిగిన పసరిక, పేరుకుపోయిన చెత్తాచెదారం వల్ల దోమలు పెరిగిపోతున్నాయని, దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పరిశుభ్రత పాటించని వ్యాపారికి జరిమానా

దుండిగల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ వార్డులో ఉన్న వేస్ట్ మడ్ ఆయిల్ షాపు కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో షాపు నిర్వాహకుడికి మున్సిపల్ అధికారులు రూ. 5 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార సముదాయాలతో పాటు వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా తమ వద్ద పని చేస్తున్న సిబ్బంది మాస్కులు, షూలు, గ్లౌజులు మొదలైన పీపీటీ కిట్లను తప్పనిసరిగా ధరించే విధంగా చూడాలని వ్యాపారులకు సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుభాష్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

చిరునామా సరిగా లేక తిరుగు టపా!

- సర్కిల్ కార్యాలయానికి చేరిన ఐడీ కార్డులు


డిజబిలిటీ ఐడీ కార్డులను పరిశీలిస్తున్న గాజులరామారం సర్కిల్ సిబ్బంది

కుత్బుల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు అధికారులు గతంలో వారి చిరునామాలను సేకరించారు. సుమారు 400 మందికి పైగా దివ్యాంగులను గుర్తించి అధికారులు వారి వివరాలను జిల్లా కలెక్టర్‌గా పంపించగా యూనిక్ డిజబిలిటీ ఐడీ కార్డులను ముద్రించారు. పోస్టల్ శాఖ ద్వారా ఆ కార్డులను దివ్యాంగుల ఇంటి అడ్రస్‌కు పంపించారు. చిరునామాలు సరిగా లేకపోవడంతో సుమారు 200 కార్డులను పోస్టల్ అధికారులు కలెక్టరేట్‌కు తిరిగి పంపించారు. వికలాంగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి వారికి పంపించాలని మంగళవారం సర్కిల్ కార్యాలయానికి కలెక్టరేట్ నుంచి కార్డులను పంపించారు. సర్కిల్ అధికారులు వాటిని దివ్యాంగులకు నేరుగా అందించేందుకు ప్రాంతాల వారీగా విభజిస్తున్నారు. అయితే చిరునామా సరిగా లేకపోవడంతో పాటు మొబైల్ నెంబర్లు కూడా లేకపోవడంతో ఎలా పంపిణీ చేయాలనే విషయంపై అధికారులు, సిబ్బంది సందిగ్ధంలో పడ్డారు.

రాష్ట్రంలో 4 లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు

- టీయూడబ్ల్యూజే రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

బర్కత్‌పుర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నూతనంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయొద్దని టీయూడబ్ల్యూజే రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. ఈ 4 లేబర్ కోడ్‌లు అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఇందు కోసం త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవిస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విరాహత్ అలీ, రాంనారాయణ తెలిపారు. 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో తమ యూనియన్ భాగస్వామ్యమవుతుందన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంయుక్త ఆధ్వర్యంలో 'కార్మిక వర్గం-4 లేబర్ కోడ్‌లు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థల ప్రభావం మీడియాపై బలంగా ఉందన్నారు. 4 లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులతో పాటు ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, లేబర్ కోడ్‌ల వల్ల కొత్త ప్రమాదం వచ్చే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశా రు. సమావేశంలో ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీవీ కృష్ణారావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్, బాల్‌రాజ్ మాట్లాడారు. 4 లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 26న జరిగే ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. సమావేశంలో ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూర్య, ఎస్.ఎల్.పద్మ, ఏఐయూటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు భరత్, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వర్కాల యాదగిరి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాములు, హెచ్‌యుజే అధ్యక్షుడు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.